వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు

తగరపువలస : భీమిలి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల వెంకటరమణ 50 కుటుంబాలు, ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ రేగానిగూడేనికి చెందిన రేగాని భానోజీ 50 కుటుంబాలతో కలిసి శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆనందపురంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ, భానోజీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ నాయకుల హామీలు నీటి మీద రాతలన్నారు. వారిని ఎవరూ నమ్మే స్థితి లేదన్నారు.

రెడ్డిక కార్పొరేషన్ ప్రతినిధుల ప్రచారం



రెడ్డి సంతపేట ప్రచారంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వరరావు, డైరెక్టర్లు అప్పలరెడ్డి, శ్రీనివాసరెడ్డి

తగరపువలస : వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలపించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ప్రతినిధులు రెడ్డి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. చైర్మన్ దుక్క లోకేశ్వరరావు రెడ్డి, డైరెక్టర్లు శీరపు అప్పలరెడ్డి, నుగ్గు శ్రీనివాసరెడ్డి, రౌతు భాస్కరరెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. వీరు రెడ్డిక సంతపేట, చిల్లపేట, జీరుపేట, మూలకుద్దు, చిప్పాడ, పరదేశిపాలెం, కాపులుప్పాడ, చిట్టివలస, పాతపాలెం, జీరుపాలెం, అమనాం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ పరిధిలో వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపీ స్థానంతోపాటు ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు క్లీన్‌స్వీప్ చేయబోతున్నారన్నారు. ప్రచారంలో గాదె రాంబాయిరెడ్డి, చేట్ల పద్మావతి, మద్ది మహాలక్ష్మి, సరోజిని, వెంపాడ ఆదిలక్ష్మి, కల్లి లలిత, జల్లు రమేష్, వెంపాడ వెంకటరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ఉజ్వల భవిష్యత్



పద్మనాభంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు నిర్వహిస్తున్న భారీ బైక్ ర్యాలీ



ఐనాడలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతిస్తున్న మహిళలు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- పద్మనాభంలో 22 పంచాయతీల మీదుగా వైఎస్సార్ సీపీ భారీ బైక్ ర్యాలీ

పద్మనాభం : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఉజ్వలంగా వుంటుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పద్మనాభం మండలంలోని 22 పంచాయతీల మీదుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు శుక్రవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని అనంత పద్మనాభ స్వామి ఆలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. మహిళల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసి ఆర్థికంగా మహారాణులను చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి పేదల సంక్షేమమే ముఖ్యమన్నారు. చంద్రబాబు మాత్రం పెత్తందారుల కోసం పనిచేస్తారన్నారు. చంద్రబాబు మేనిపెస్టో పచ్చి బూటకమని... అది ఆచరణ సాధ్యం కాదని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలంతా నమ్ముతున్నారన్నారు. గంటా శ్రీనివాసరావుకు ఎవరూ ఓటు వేయొద్దన్నారు. గంటాను గెలిపిస్తే నియోజవర్గంలోని కొండలు, ఇసుక, ప్రభుత్వ భూములను దోచుకుంటారన్నారు. ప్రజలకు అందుబాటులో వుండకుండా తిరుగుతాడన్నారు. గతంలో భీమునిపట్నం నుంచి గెలిచి మంత్రి అయిన గంటా శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు ముఖం చూపించలేదన్న విషయం మరిచిపోకూడన్నారు. తనను గెలిపిస్తే నిత్యం ప్రజల మధ్య వుంటూ సేవ చేస్తానన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖపట్నం ఎంపీగా గెలిపించాలని కోరారు. పద్మనాభంలో ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ రెడ్డిపల్లి, విజయానందపురం చిన్నాపురం, కొయ్యపేట, ఐనాడ, కోరాడ, వెంకటాపురం గ్రామాలను కలుపుకుని సాగింది. ర్యాలీలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారరథంపై ముందుకు సాగగా అడుగడుగునా మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ర్యాలీలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, అవనాపు విక్రమ్, సుంకర బంగారప్పడు, తాలాడ పద్మనాభం, పల్లంటి చిన్నారావు, బుగత సత్యనారాయణ, బేపల గురునాయుడు, కొండ్రోతు శ్రీనివాసరావు, చందక శ్రీను, మామిడి శివ రామకృష్ణ, కోరాడ పాపారావు, జి.వి.కె.కె.వర్మ, నల్లి సన్యాసప్పడు, బొలె అప్పలనాయుడు, సుంకర నారాయణరావు, గాడు అప్పలరాజు, తాలాడ నరిసింహనాయుడు పాల్గొన్నారు.

25 వేల మెజారిటీతో గెలుస్తా

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సీఎం జగన్ ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా 25 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆనందపురం మండలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు, గృహసారథుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం టీడీపీ సృష్టించిన ఫేక్ హైప్‌తో మైండ్‌గేమ్ ఆడుతోందన్నారు. వారి వలలో ఎవరూ పడవద్దన్నారు. మరో 48 గంటలు కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉంటూ గతంలో మండలం నుంచి తనకు ఇచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలంతా వైఎస్సార్‌సీతోనే ఉన్నారన్నారు. వారిని జాగ్రత్తగా బూత్ వరకు తీసుకొచ్చి వారితో ఓటు వేయించాలని కోరారు. అపవిత్ర బంధంతో ప్రజల ముందుకు వచ్చిన టీడీపీ, బీజేపీ, జనసేనను ప్రజలు నమ్మరన్నారు. మంచి చేసే సీఎం జగన్ తప్ప ఓటర్లకు ఎవరూ కనిపించరన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు శనిగా దాపురించినట్టు పింఛనర్లు తిట్టుకుంటున్నారన్నారు. హీరో లాంటి జగన్‌తో తలపడుతున్న డూప్‌లు గెలవలేరన్నారు. మనం గ్రామగ్రామాన పండగలా ప్రచారం చేసుకోగలిగితే టీడీపీ వాళ్లు పగటి వేషగాళ్లలా తూతూమంత్రంగా ప్రచారం చేశారన్నారు.

పార్టీని వీడిన వారు పదవులకు రాజీనామా చేయాలి

ఇటీవల వైఎస్సార్‌సీపీని వీడుతూ టీడీపీలో చేరిన వారంతా 2019లో తనకు ఓటు వేయనివారేనన్నారు. తనతోను, ప్రభుత్వంతో పనిచేయించుకోవడానికే సిగ్గు లేకుండా నా కాళ్ల కిందకు దూరి వచ్చారన్నారు. వారికి నైతిక విలువలు ఉంటే పదవులకు రాజీనామా చేసి వెళ్లాలన్నారు. గతంలో సీఎం జగన్‌ను మోసం చేసి వెళ్లిపోయిన 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీల మాదిరిగానే ఇప్పుడు పార్టీలు మారుతున్న వారికి భవిష్యత్తు ఉండదన్నారు. చంద్రబాబు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు మేనిఫెస్టోను కాపీ కొడితే... గత ఐదేళ్లలో తాను పూర్తి చేసిన అభివృద్ధి పనులను గంటా కాపీ కొట్టాడన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బోని అప్పలనాయుడు, పాండ్రంగి శ్రీను, బొట్ట రామకృష్ణ, బొద్దపు శ్రీను, పిన్నింటి వెంకటరమణ, దవళ నాగేశ్వరరావు, షిణగం దామోదరరావు, కోరాడ వెంకట రమణారావు, లెంక రాంబాబు, ఉప్పాడ సూర్రెడ్డి, బోయి వెంకటరమణ, ఎస్.చంద్రమౌళి, కాళ్ల గౌరి, కోరాడ అప్పలస్వామి నాయుడు, ముసలినాయుడు, కోన శ్రీను, కోరాడ రాంబాబు, బంక శ్రీను పాల్గొన్నారు.



ఆనందపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రచార పర్వం



కొమ్మాది : జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న పిల్లా సత్యనారాయణ, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, సియాద్రి కనకరాజు, గుంటుబోయిన శ్రీనివాస్



భీమునిపట్నం : చిన్నబజారు ప్రాంతంలో ప్రచారంలో ప్రభాకర్ నాయుడు, రమేష్, వెంకటేష్, సంతోష్, కుమార్, ప్రసాద్, శ్రీను, సాయి



కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు ఉప్పాడ సమీప పాతూరు పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దాలపల్లి కొండబాబు